విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily




సంపుటి : 3 | సంచిక : 271 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 21 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

## టెక్ దిగ్గజాలతో చంద్రబాబు విస్తృత చర్చలు




- నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు
- ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో అడోబ్, ఆరామ్‌కో, ఎన్విడియా వంటి దిగ్గజాలతో సీఎం భేటీ
- ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కీలక చర్చలు
- టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరని స్పష్టం చేసిన చంద్రబాబు
- పాఠశాలల్లో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు లెగో సంస్థతో సంప్రదింపులు




ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక చర్చలు జరిపారు. టెక్ నైపుణ్యాలున్న యువశక్తే రాష్ట్రానికి అతిపెద్ద వనరని, వారిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ వంటి

2





## ఏఐ సమ్మిట్‌లో హైడ్రామా

- చొక్కాలు విప్పి కాంగ్రెస్ కార్యకర్తల వీరంగం!
- ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- అంతర్జాతీయ వేదికపై అప్రతిష్ట.. ఇది 'నేషనల్ షేమ్' అంటూ బీజేపీ ఫైర్

2

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం



- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

2



2

## సిగరేట్ కాల్చొద్దు అని అన్నందుకు..

పెట్రోల్ బంకులో నిప్పు పెట్టిన ఉన్మాది!

బైక్ ట్యాంకులోకి వెలిగించిన లైటర్ విసిరిన వైనం..

ఎగసిపడిన మంటలు..

అప్రమత్తమైన సిబ్బంది..



## ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై బ్రిటన్‌లో తీవ్ర దుమారం

మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

2




## ట్రంప్ సుంకాలు చెల్లవు

- అధ్యక్షుడికి అమెరికా సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ
- ప్రపంచ దేశాలపై విధించిన భారీ టారిఫ్‌ల రద్దు
- 6:3 మెజారిటీతో అమెరికా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు
- కోర్టు తీర్పుపై మండిపడిన డొనాల్డ్ ట్రంప్
- మరింత రెచ్చిపోతూ అదనంగా 10 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటన
- ధర్మాసనం విదేశీ ప్రభావానికి గురైందని ఆక్షేపణ
- భారత్‌తో ఒప్పందానికి ముప్పేమీ లేదన్న ట్రంప్

వాషింగ్టన్: దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలపై ఎడాపెడా భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సర్వోన్నత న్యాయస్థానం లో శుక్రవారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా చట్టసభల(కాంగ్రెస్) అనుమతిలేకుండా విధించిన ఆ సుంకాలను రద్దుచేస్తూ తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం 6:3 మెజారిటీతో తీర్పు వెలువరించింది. అధ్యక్షుడి అత్యవసర అధికారాల చట్టాన్ని వినియోగిస్తూ ప్రతీకార సుంకాలు విధించడాన్ని కూడా ధర్మాసనం తప్పుపట్టింది. రాజ్యాంగం ప్రకారం చట్టసభలకు మాత్రమే పన్నులు, సుంకాల విధింపు అధికారం ఉంటుందని స్పష్టంచేసింది. 'పన్నులు, సుంకాలు విధించే అధికారాన్ని రాజ్యాంగ నిర్మాతలు కార్యనిర్వాహక శాఖకు ఇవ్వలేదు'

2

మండలి సాక్షిగా వైకాపా

## మహాపచారం

- శ్రీవారి చిత్రపటాలతో సభలో ఆందోళన
- ఛైర్మన్ వారించినా తగ్గని ఆ పార్టీ సభ్యులు
- మంత్రి లోకేశ్, కూటమి పార్టీల సభ్యుల తీవ్ర అభ్యంతరం
- దేవుణ్ని రాజకీయాల్లోకి లాగుతారా అంటూ ధ్వజం



వైకాపా ఎమ్మెల్సీలు శ్రీవారి చిత్రపటాల్ని ప్రదర్శిస్తూ శుక్రవారం మండలిలో ఆందోళనకు దిగడం దుమారం రేపింది. దేవుడి ఫొటోలు పట్టుకుని వైకాపా సభ్యులు సభలో ప్రవర్తించిన తీరుపై విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా స్పందించారు. ఇతర మంత్రులు, కూటమి పార్టీల సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పలువురు సభ్యులు పోడియం వద్దకు చేరి తమ నిరసన

2

## కృష్ణమ్మ ఒడ్డున గోదావరి నేతలకు లోకేశ్ విందు...

- కూటమి ప్రజాప్రతినిధుల కోసం మంత్రి లోకేశ్ ఆత్మీయ విందులు
- రాజమండ్రి, నర్సాపురం నేతలకు ఉండవల్లిలో ఆతిథ్యం
- కుటుంబ సమేతంగా హాజరై సందడి చేసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు
- మూడు పార్టీలు కాదు ఒకే కుటుంబమని చాటిచెప్పిన నేతలు
- మహిళలకు మంగళగిరి పట్టుచీరలను బహూకరించిన లోకేశ్



2

## ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది



ఏపీలో వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైకాపా కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు.

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

-మొదటిపేజీ తరువాయి

భవిష్యత్ రంగాల్లో ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలతో ఆయన వేర్వేరుగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్చలు జరిపారు.

**టెక్ దిగ్గజాలతో కీలక సమావేశాలు**

ఏపీ పెవిలియన్‌లో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్‌కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లా వంటి ప్రముఖులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు.

ప్రముఖ టెక్నాలజీ సంస్థ అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ సందర్భంగా, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకు స్పందించిన శంతను నారాయణ్, విద్యార్థులు, నిపుణులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, పౌరసేవల డిజిటలైజేషన్ వంటి అంశాలపై కూడా ఇరువురి మధ్య ఫలప్రదమైన చర్చ జరిగింది.

ప్రపంచ ఇంధన దిగ్గజం సౌదీ ఆరామ్‌కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి జరిపిన చర్చల్లో ఏపీలో సౌర విద్యుత్‌తో సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ కార్యకలాపాలు విస్తరించాలని ఆరామ్‌కోను ఆహ్వానించారు.

**ఏఐ, డిజైన్ రంగాల్లో భాగస్వామ్యానికి పిలుపు**

ఏఐ చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మెండ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న 'ఏపీ ఫస్ట్' ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని కోరారు. ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీతో మాట్లాడుతూ.. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) అభివృద్ధి చేయాలని సూచించారు.

**పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ విద్య**

పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు లెగో ఎడ్యుకేషన్ సంస్థ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌ను కోరారు. విశాఖపట్నంలో 'లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. క్వాంటెలా ఇంక్ ఛైర్మన్ శ్రీధర్ గధితో సమావేశమై స్మార్ట్ గవర్నెన్స్, పౌరసేవల్లో ఏఐ సొల్యూషన్స్ వినియోగంపై చర్చించారు.

**ఏఐ స్టాళ్లను సందర్శించిన సీఎం**

సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఎన్విడియా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో ఏఐ వినియోగం ద్వారా వస్తున్న ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న 'సంజీవని' (డిజిటల్ హెల్త్ రికార్డులు), డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రదర్శించింది. రోబోటిక్స్, ఏఐ ఆధారిత సేవల గురించి సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ, నాలెడ్జ ఎకానమీలో అగ్రగామిగా నిలపాలన్న తన దార్శనికతను చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

వాషింగ్టన్, ఫిబ్రవరి 20: అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్‌లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసిండ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉ దహరిస్తూ.. 'ఏలియన్స్ ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్నిమాత్రం బయట పెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య ప్రక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ఒళ్లెలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

# ట్రంప్ సుంకాలు చెల్లవు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన విస్తృత టారిఫ్‌లను (దిగుమతి సుంకాలు) అమెరికా సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. 1977 నాటి అత్యవసర చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు 6-3 మెజారిటీతో సంచలన తీర్పు వెలువరించింది. ట్రంప్ కార్యనిర్వాహక అధికారాలకు కన్జర్వేటివ్ మెజారిటీ ఉన్న కోర్టు కళ్లెం వేయడం అరుదైన ఘటనగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

ఈ తీర్పుపై మెజారిటీ తరఫున అభిప్రాయాన్ని రాసిన ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్, అధ్యక్షుడి అధికారాల పరిధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. "అపరిమితమైన మొత్తంలో, కాలపరిమితి లేకుండా, విస్తృత స్థాయిలో ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారాన్ని అధ్యక్షుడు కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా చూసినప్పుడు, అటువంటి అధికారాన్ని వినియోగించుకోవాలంటే కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్) నుంచి స్పష్టమైన అనుమతి ఉండాలి. కానీ, ట్రంప్ ఆధారపడిన 1977 చట్టానికి ఆ స్థాయి అధికారం లేదు" అని రాబర్ట్స్ తన తీర్పులో పేర్కొన్నారు.అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద అధ్యక్షుడికి అసాధారణ పరిస్థితుల్లో దిగుమతులను నియంత్రించే అధికారం మాత్రమే ఉందని, టారిఫ్‌లు విధించే అధికారం లేదని కోర్టు తేల్చి చెప్పింది. "ఆర్థిక లేదా విదేశీ వ్యవహారాల్లో మాకు ప్రత్యేక నైపుణ్యం ఉందని చెప్పడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం మాకు కేటాయించిన పరిమిత పాత్రను మాత్రమే పోషిస్తున్నాం. ఆ పాత్రను నిర్వర్తిస్తూ, ఐఈఈపీఏ చట్టం అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారాన్ని ఇవ్వలేదని మేము స్పష్టం చేస్తున్నాం," అని జస్టిస్ రాబర్ట్స్ వివరించారు.ఫెంటానిల్, వాణిజ్య లోటు వంటి అంశాలను జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన ట్రంప్, ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు అమలు చేశారు. ఇందులో భాగంగానే భారత్‌పై 18 శాతం టారిఫ్ విధించారు. దాదాపు 50 ఏళ్ల చరిత్ర ఉన్న ఐఈఈపీఏ చట్టాన్ని టారిఫ్‌ల కోసం ఉపయోగించిన తొలి అధ్యక్షుడు ట్రంప్ కావడం గమనార్హం.

అయితే, ఉక్కు, అల్యూమినియం, రాగి వంటి ఉత్పత్తులపై విధించిన రంగాల వారీ టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు. వాటిని వేరే చట్టాల కింద విధించడంతో అవి యథావిధిగా కొనసాగుతాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే చెల్లించిన బిలియన్ల డాలర్ల టారిఫ్‌లను తిరిగి పొందేందుకు కంపెనీలు ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉంది. కాస్ట్‌కో, టయోటా గ్రూప్, రెవ్లాన్ వంటి వందలాది కంపెనీలు ఇప్పటికే ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్నాయి. ఈ తీర్పు ట్రంప్ ప్రభుత్వానికి పెద్ద ఓటమి అయినప్పటికీ, టారిఫ్‌లు విధించే రాజ్యాంగబద్ధమైన అధికారం కాంగ్రెస్‌కు ఇప్పటికీ ఉంది.

# మండలి సాక్షిగా వైకాపా మహాపచారం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. దేవుణ్ని రాజకీయాల్లోకి లాగుతారా? బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు.

శుక్రవారం ఉదయం 10.07 గంటలకు మండలి ప్రారంభమైంది. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై చర్చించేందుకు ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, ఇందాపూర్ డెయిరీ పేరుతో హెరిటేజ్ సంస్థ తితిదేకి నెయ్యి సరఫరా అంశంపై చర్చించేందుకు వైకాపా ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, మాధవరావు, ఎస్.మంగమ్మ ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఛైర్మన్ మోషేనురాజు తిరస్కరించి ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. తామిచ్చిన వాయిదా తీర్మానంపై చర్చ చేపట్టాలని వైకాపా సభ్యులు వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను, ఇతర ప్లకార్డులను చేతపట్టుకుని పోడియం చుట్టుముట్టి ఆందోళనకు దిగారు. ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, పాలవలస విక్రాంత్, కుంభా రవిబాబు, కల్పలతా రెడ్డి, వరుదు కల్యాణి, మురుగుడు హనుమంతరావు, రమేష్ యాదవ్ దేవుడి చిత్రపటాలను ప్రదర్శిస్తూ చర్చకు పట్టుబట్టారు. తిరస్కరించిన తీర్మానంపై చర్చను కోరడం మంచి విధానం కాదని ఛైర్మన్ చెబుతున్నా వైకాపా సభ్యులు ఆందోళన కొనసాగించారు. దేవుడి బొమ్మను తీసేయాలని ఆయన వారిస్తున్నా పట్టించుకోలేదు. వైకాపా సభ్యుల తీరుపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా మండిపడ్డారు. 'దేవుడి చిత్రపటాల్ని పట్టుకుని వైకాపా సభ్యులు సభలోకి రావడం దుర్మార్గపు చర్య. దేశ చరిత్రలోనే ఇలా ఎక్కడా జరగలేదు. శ్రీవారిని రాజకీయాల్లోకి లాగే ఇలాంటి చర్యను అనుమతించకూడదు. దేవుడంటే నమ్మకం, గౌరవం లేదు. కనీస భయం లేదు. వాళ్ల నాయకుడు చెప్పినట్టు నడుచుకుంటున్నారు. వేంకటేశ్వరస్వామి ఫొటోల్ని సభలోకి తీసుకొచ్చి హిందూ ధర్మాన్ని కించపరుస్తూ ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు' అని విరుచుకుపడ్డారు. వైకాపా సభ్యుల తీరును ఖండిస్తూ తన హెడ్‌ఫోన్‌ను బెంచికేసి కొట్టి నిరసన తెలిపారు. వైకాపా సభ్యుల ఆందోళనతో సభను ఛైర్మన్ వాయిదా వేశారు. వెంటనే వారు స్వామి వారి ఫొటోలను టేబుల్‌పై పడేసి వెళ్లిపోయారు.

**వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్**

మండలి వాయిదాపడ్డ తర్వాత కూటమి పార్టీల నాయకులు తెదేపా శాసనసభాపక్ష కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. వైకాపా సభ్యుల తీరును తీవ్రంగా ఖండించాలని నిర్ణయించారు. ఛైర్మన్ మోషేనురాజును కలిసి తమ నిరసన తెలిపారు. మండలిలో భాజపా పక్షనేత సోము వీర్రాజు ఈ పరిణామాలను పార్టీ అధినాయకత్వానికి ఫోన్‌లో తెలియజేశారు.

**5 నిమిషాలే సాగిన సభ**

మధ్యాహ్నం 1.07 గంటలకు సభ తిరిగి ప్రారంభమవగానే చెప్పులు, బూట్లు ధరించి శ్రీవారి పటాన్ని సభలోకి తెచ్చి చేసిన అపచారానికి వైకాపా ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలంటూ కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. వైకాపా సభ్యులు ఈసారి సీఎం చంద్రబాబు బూట్లు వేసుకుని వేంకటేశ్వరస్వామి

చిత్రపటాన్ని పట్టుకున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం దగ్గరకు చేరి ఆందోళనకు దిగారు. ఈ ఆందోళన మధ్యనే 'ప్రభుత్వ పాఠశాలల్లో చేనేత యూనిఫాం దుస్తుల'కు సంబంధించి అడిగిన ప్రశ్నను సభ్యుని విన్నపం మేరకు వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. మిగతా ప్రశ్నలకు సమాధానం చెప్పినట్టుగానే భావించాలని సోమవారానికి మండలిని వాయిదా వేశారు. ఇదంతా నిమిషంలోనే జరిగిపోయింది. మొత్తంగా మండలి శుక్రవారం మండలి 5 నిమిషాలే సాగింది.

## బ్రిటన్లో ఎప్టీన్ సెక్స్ రాకెట్పై తీవ్ర దుమారం

లండన్, ఫిబ్రవరి 20: ఎప్రిస్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్లో లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్బాటెన్- విండ్సర్ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎవన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి. సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్లోని ఫ్రాగ్మోర్ కాటేజ్లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎక్ప్టన్తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

## ఏఐ సమ్మిట్లో హైడ్రామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: దేశ రాజధానిలోని భారత్ మండపం వేదికగా ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజా లు, విదేశీ ప్రతినిధుల సమక్షంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' లో శుక్రవారం తీవ్ర కలకలం రేగింది. సదస్సు చివరి రోజున పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హాలులోకి దూసుకువచ్చి చొక్కాలు విప్పి నిరసన తెలపడం సంచలనంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో హాల్ నంబర్ 5 లోకి దాదాపు 10 మంది యువకులు గుంపుగా ప్రవే శించారు. ఒక్కసారిగా తమ చొక్కాలు విప్పేసి, గాలిలో ఊపుతూ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మో దీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా "పీఎం ఈజామిస్ట్" అని రాసి ఉన్న టీ-షర్టులను ప్రదర్శిస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం (ట్రేడ్డీల్) వల్ల దేశానికి నష్టం జరుగుతోందని ఆరోపించారు. వీరంతా ఆన్లైన్ ద్వారా ప్రతినిధులుగా రిజిస్టర్ చేసుకుని, లోపల ధరించిన నిరసన టీ-షర్టులపై స్వెటర్లు, జాకెట్లు వేసుకుని భద్రతా సిబ్బందిని బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది.

ఇది దేశానికే అవమానంఈ ఘటనపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది కేవలం నిరసన కాదని, అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను దిగజార్చే "నేషనల్ షేమ్" అని అభివర్ణించారు. "ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంటే, కాంగ్రెస్ ఇలాంటి చిల్లర రాజకీయాలతో దేశాన్ని అప్రతిష్టపాలు చేస్తోంది" అని ధ్వజమెత్తారు. బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందిస్తూ.. ఇది ఐఎన్సీ కాదు, ఏఎన్సీ (యాంటీ నేషనల్కాంగ్రెస్) అని విమర్శించారు. మరోవైపు యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ తమ కార్యకర్తల చర్యను సమర్థించారు. నిరుద్యోగం, దేశ ప్రయోజనాలను పణంగా పెట్టే వాణిజ్య ఒప్పందాలపై గళం ఎత్తడం తమ హక్కు అని స్పష్టం చేశారు. అయితే, అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే భారత్ మండపంలోకి నిరసనకారులు ఎలా ప్రవేశించారనే దానిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే 10 మందిని అదుపులోకి తీసుకుని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వీరికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## సిగరేట్ కాల్చొద్దు అని అన్నందుకు..

రాయ్పూర్, ఫిబ్రవరి 20 : పెట్రోల్ బంకులో నిప్పు రాజేయడం ఎంత ప్రమాదకరమో తెలిసినా... కేవలం సిగరెట్ కాల్చొద్దని చెప్పినందుకు ఒక వ్యక్తి పెట్రోల్ బంకుకే నిప్పు పెట్టిన భయానక ఘటన ఛత్తీస్ గఢ్ రాజధాని రాయ్పూర్లో చోటుచేసుకుంది. మంటలు ఎగసిపడుతున్న సమయంలో సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. రాయ్పూర్లోని ఉర్లా ప్రాంతంలో ఉన్న ఒక పెట్రోల్ బంకు వద్దకు ఫిబ్రవరి 18న రాత్రి ఇద్దరు వ్యక్తులు బైక్పై వచ్చారు. సిబ్బంది బైక్లో పెట్రోల్ నింపుతుండగా, వెనుక కూర్చున్న వ్యక్తి కిందకు దిగి నిబంధనలకు విరుద్ధంగా సిగరెట్ వెలిగించేందుకు ప్రయత్నించాడు. అది గమనించిన బంకు ఉద్యోగి.. ఇక్కడ సిగరెట్ కాల్చడం ప్రమాదకరమని, కాల్చవద్దని వారించాడు. సిబ్బంది
వారించడంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన ఆ వ్యక్తి, తన చేతిలో ఉన్న లైటర్ను వెలిగించి ఏకంగా పెట్రోల్ నిండుతున్న బైక్ ట్యాంకులోకి విసిరాడు. క్షణాల్లోనే పెట్రోల్ ట్యాంకు నుండి భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఒక్కసారిగా మంటలు రావడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి, బంకు సిబ్బంది భయంతో పరుగులు తీశారు. ప్రమాదాన్ని పసిగట్టిన మరో ఉద్యోగి వెంటనే ఇంధన సరఫరాను నిలిపివేసి, అగ్నిమాపక పరికరంతో మంటలను ఆర్పివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పారిపోతున్న నిందితులను బంకు సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితులను ధర్మేంద్ర సింగ్, ఇమ్రాన్ ఖురైషిగా గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారి బైక్, లైటర్ను స్వాధీనం చేసుకుని, హత్యాయత్నం, పేలుడు పదార్థాల చట్టం కింద పలు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. ఈ దృశ్యాలన్నీ బంకులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

## కృష్ణమ్మ ఒడ్డున గోదావరి నేతలకు లోకేశ్ విందు...

రాజకీయాల్లో కుటుంబ విలువలకు, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. కూటమిలోని ప్రజాప్రతినిధుల కోసం ఆయన ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ విందు సమావేశాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నాడు... రాజమండ్రి, నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆతిథ్యమిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల కోసం ఉండవల్లిలోని తన నివాసంలో కుటుంబసమేతంగా విందు ఏర్పాటు చేశారు.కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం వనభోజనాలను తలపించింది. గోదావరి జిల్లాల నుంచి వచ్చిన అతిథులకు లోకేశ్ దంపతులు ఘన స్వాగతం పలికి, మర్చిపోలేని ఆతిథ్యం ఇచ్చారు. పెద్దల మధ్య సంభాషణలు, పిల్లల ఆటపాటలు, మహిళల పలకరింపులతో ఆ ప్రాంగణమంతా సందడిగా మారింది. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన నేతలంతా తమ కుటుంబాలతో హాజరై.. కూటమి అంటే మూడు పార్టీలు కాదని, అదొకటేనని చాటిచెప్పారు.ఈ సందర్భంగా నేతలు మంత్రి లోకేశ్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తనకు ఎంతో ఇష్టమైన రత్నం పెన్ను లోకేశ్ కు బహుమతిగా ఇచ్చారు. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.. లోకేశ్, బ్రాహ్మణి దంపతుల చిత్రాన్ని వస్త్రంపై ఎంతో కళాత్మకంగా ఎంబ్రాయిడరీ చేసి కానుకగా అందించారు. విందు అనంతరం మహిళలందరికీ లోకేశ్ దంపతులు మంగళగిరి పట్టుచీరలను బహూకరించారు.

ఈ ఆత్మీయ విందుకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బత్తుల బలరామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు తమ కుటుంబసభ్యులతో కలిసి హాజరయ్యారు.

# కల్తీ నెయ్యి కుంభ కోణం నుంచి తప్పించు కోవడానికే హెరిటేజ్ పై వైసీపీ బురదజల్లుతోంది



- సీబీఐ నివేదికలున్నా 'క్లీన్ చిట్' నాటకం.
- ప్రజలను మభ్యపెట్టే దారి మళ్లింపు రాజకీయాలు.
- మత భావోద్వేగాలను రెచ్చగొట్టి, అవినీతిని కప్పిపుచ్చే జగన్ ముఠా.
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.

**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వాడినట్టు సీబీఐ నివేదికల్లో తేలిన నేపథ్యంలో, గత వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన వైఫల్యాలు, అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకే దారి మళ్లింపు రాజకీయాలకు దిగుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకైన ప్రసాదాన్ని కల్తీ చేయడం అనేది దుర్మార్గమైన చర్యగా నిలిచిందన్నారు. సీబీఐ నివేదిక వెలుగు లోకి వచ్చిన తర్వాత బాధ్యత వహించాల్సిన చోట, జగన్ రెడ్డి, ఆయన ముఠా తమకే తామే క్లీన్ చిట్ ఇచ్చుకున్నట్లు ప్రచారం చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని పల్లా వ్యాఖ్యానించారు. అయితే జాతీయ మీడియా, స్వామీజీలు, పూజారులు, మతపెద్దలు, తిరుమల భక్తులు తీవ్రంగా స్పందించడంతో ఆ ప్రచారం నిలవలేకపోయిందన్నారు. తిరుమల వంటి పవిత్రక్షేత్రంలో ప్రసాదం తయారీలో కల్తీ ఎలా జరిగిందన్న ప్రశ్న దేశవ్యాప్తంగా వినిపించిందన్నారు. తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో మాజీ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి స్వయంగా కల్తీ జరిగిందని ఒప్పుకున్నా, ఆ అంశాన్ని పక్కనపెట్టి లేనిపోని సంస్థల పై ఆరోపణలు చేయడం ద్వారా అసలు దోషాల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ దారి మళ్లింపు మాత్రమేనని తెలిపారు. నిజాలు బయటపడుతున్న క్రమంలో, కల్తీ నెయ్యి వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను వివాదం లోకి లాగారని పల్లా ఆరోపించారు. తిరుమల దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిందన్న నిరాధార ఆరోపణలు ప్రచారంలోకి తెచ్చారని విమర్శించారు. ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్‌కు యాజమాన్య సంబంధం ఉందన్న అపోహలు సృష్టించారని అన్నారు. అయితే ఇందుకు ఒక్క ఆధారమూ చూపించలేకపోయారని స్పష్టం చేశారు.

హెరిటేజ్ సంస్థ పై ప్రచురిత మైన పరువు నష్టం కలిగించే కథనాల విషయంలో ఢిల్లీ హైకోర్టు జోక్యం చేసుకుని, 24 గంటల్లోగా సంబంధిత కంటెంట్ తొలగించాలని ఆదేశించడం గమనార్హమని పల్లా అన్నారు. అసత్య ఆరోపణలు చట్టపరమైన పరిశీలనను తట్టుకోలేవన్నది స్పష్టమైందని వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాలకు పైగా నిష్కళంక చరిత్ర కలిగిన హెరిటేజ్ సంస్థపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని సహించబోమని పల్లా స్పష్టం చేశారు. నాణ్యతకు మారుపేరుగా నిలిచిన హెరిటేజ్ సంస్థ ప్రతిష్టను దిగజార్చేందుకు చేసిన ఈ దుష్ప్రచారానికి చట్టపర మైన సమాధానం రావడం సహజమని, అందుకే బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ ఫుడ్స్ లీగల్ నోటీసు జారీ చేసిందన్నారు. బేషరతు క్షమాపణతో పాటు నష్టపరిహారం కోరుతూ నోటీసు ఇవ్వడం వైసీపీ అసత్య ప్రచారానికి గట్టి హెచ్చరికగా అభివర్ణించారు. వైఎస్సార్‌సీపీ గత పాలనలో ప్రభుత్వ భూములు, ప్రత్యేక జీఓల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన చరిత్రను ప్రజలు మర్చిపోలేదన్నారు. భారతి సిమెంట్స్, సాక్షి వంటి సంస్థలకు ప్రజాసొమ్ము మళ్లించిన వారే ఇప్పుడు ఇతరులపై బురదజల్లడం విరుద్ధమన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కోట్లాది హిందువుల భావోద్వేగాలను అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులు కారని, వారు స్పష్టంగా జగన్ ముఠా చేస్తున్నవన్నీ గమనిస్తున్నారని తెలిపారు. తిరుమల వంటి పవిత్రక్షేత్రాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సమాజం సహించదన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చి బాధ్యులు తప్పకుండా శిక్షించబడతారని, సత్యం ఆలస్యమైనా గెలుస్తుందని పల్లా శ్రీనివాసరావు తేల్చిచెప్పారు.

# గ్రామీణ డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు బలమైన పునాది.

- జీడీఎస్ సమ్మేళన్ కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలనలో సిపిఎంజీ శ్రీదేవి.

**గుంటూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** గుంటూరులో ఫిబ్రవరి 22న గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం నిర్వహించనున్నట్లు చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ (సిపిఎంజీ) శ్రీదేవి తెలిపారు. గుంటూరు నగర శివారులో గల బొమ్మిడాల నగర్ లో ఉన్న శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సొసైటీలో ఫిబ్రవరి 22, ఆదివారం నాడు జరగబోవు ఈ కార్యక్రమం ఏర్పాట్లను ఆమె శుక్రవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా, కమ్యూనికేషన్స్ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన బోతున్న ఈ కార్యక్రమాన్ని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో నిర్వహిస్తున్నారని, కార్యక్రమం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది అని సందర్భంగా శ్రీదేవి వివరించారు. ఈ సందర్భంగా సీపీఎంజీ శ్రీదేవి మాట్లాడుతూ ఫిబ్రవరి 22 న గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం నిర్వహించనున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 9,100 బ్రాంచ్ పోస్టాఫీసుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామీణ డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు బలమైన పునాది అన్నారు. ఉత్తరాల బట్వాడా, సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల ప్రారంభం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సేవలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది గ్రామీణ డాక్ సేవకులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఈ సమ్మేళనం లక్ష్యం. ఉత్తమంగా పనిచేసిన 10 మంది గ్రామీణ డాక్ సేవకులను కార్యక్రమంలో ఘనంగా సత్కరించనున్నాము. ఈ సమ్మేళనానికి కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్నారన్నారు. డాక్ సేవ – – జన సేవ అనే లక్ష్యంతో పోస్టల్ శాఖ గ్రామీణ ప్రజలకు మరింత సమర్థవంత మైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉంది.







ఈ పరిశీలన కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ గుంటూరు డివిజన్ యు. యలమందయ్య, అసిస్టెంట్. డైరెక్టర్ ఆఫీస్ అఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ విజయవాడ ఎస్. వీర నారాయణ, సూపరిండెంట్ పోస్టల్ స్టోర్స్ డిపో. విజయవాడ వై.వి.ఎన్ రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.





- ఉద్యోగుల గ్రీవెన్స్ 16 అర్జీలు.
- జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్.

**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** ఉద్యోగుల యొక్క వ్యక్తి గత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయ మైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో 16 మంది ఉద్యోగులు వారి వ్యక్తిగత సమస్యల పై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూ శాఖ వి -8, విద్యుత్ శాఖ-3, వ్యవసాయ శాఖ -2, ఖజానా శాఖ, విద్యా శాఖ, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శాఖల ఉద్యోగులు ఒకొక్కటి చొప్పున అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజలను మభ్య పెట్టేందుకే తప్పుడు ప్రచారం

- హెరిటేజ్ పై తప్పుడు ప్రచారం తగదు రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)



**గాజువాక, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ నెయ్యి కేసుల్లో పీకల్లోతుల్లో కూరుకు పోయిన వైసిపి హెరిటేజ్ పై ఆరోపణలు చేయడం దుర్మార్గమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం జగన్ అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డు తయారీలో పాల సేకరణ లేకుండా, వివిధ ద్రవాలతో కల్తీ నెయ్యి తయారీ విషయాన్ని నుంచి ప్రజలను దారి మళ్లించాలని, హెరిటేజ్ పై బురద జల్లె రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతిపక్ష నేతగా ఉన్నటువంటి బొత్స సత్యనారాయణ కు ఛీజ్ ప్యాకెట్ కి నెయ్యి ప్యాకెట్ కి తేడా తెలియని దుస్థితిలో ఉన్నారని, ఇవన్నీ ప్రజలకు గ్రహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజ్యం, కర్రీ కన్నారావు, పావాడ వెంకటరమణ మూర్తి, జాన్ రమేష్, కళ్యాణ్ చెక్రవర్తి, సుందర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# దూరదర్శన్ లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్‌మెంట్‌కు గడువు పెంపు

ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కోసం డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామకం

**విజయవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు (స్ట్రింగర్ల) ఎంపానెల్ మెంట్ కు దరఖాస్తుల స్వీకరణ గడువు 10 మార్చి, 2026 వరకూ పొడిగించింది. జర్నలిజంలో అనుభవం కలిగిన వారిని నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఎన్యు (ప్రాంతీయ వార్త విభాగం), డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో ఒక ప్రకటన ద్వారా స్ట్రింగర్ల నియామాకానికి ఆహ్వానించిన గడువు 20 ఫిబ్రవరితో ముగుస్తోంది. అయితే ఈ ధరఖాస్తుల స్వీకరణ గడువును 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకూ పొడిగించడం జరిగింది. పాత్రికేయ రంగంలో అనుభవం, అభిరుచి ఉన్న ఇతరులు ఈ స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్ కు ధరఖాస్తు చేయవచ్చు. ప్రసార భారతి నియమ నిబంధనలు అనుసరించి ఇతర సంస్థల్లో పని చేస్తున్న వ్యక్తులూ కూడా స్ట్రింగర్లుగా ఎంపికైతే దూరదర్శన్ లో కూడా వార్తలు అందించి అధనపు ఉపాధి పొందవచ్చును.

ఈ ఎంపానెల్‌మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్ కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లా లోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ.1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడ లోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్‌లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.

నోటిఫికేషన్ లింక్:
https://prasarbharati.gov.in/wp-content/uploads/2026/02/RNU-DDK-vijayawada-Stingers-corrigdm.pdf

# పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలి

- బుచ్చిరాజుపేట లో నిర్వాసితుడు ఆందోళన



**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** అర్సీలాల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ భూ సేకరణ నిర్వాసితులకు పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని బుచ్చిరాజుపేట గ్రామానికి చెందిన కాళ్ళ కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్టీల్ ప్లాంట్ కు కేటాయించిన స్థలంలో ఫెన్సింగ్ వేసేందుకు జెసిబి తో అధికారులు పనులు చేస్తుండగా, నిర్వాసితుడు కాళ్ల కృష్ణ, అతని కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుడు కృష్ణ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ భూసేకరణలో తమ ఇల్లు కోల్పోయామని తమ ఇంటికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పరిహారం చెల్లించకుండా, ఇంటిని ఫెన్సింగ్ లోపల ఉండగా మార్గాన్ని ఎలా మూసివేస్తారని అధికారులను నిలదీశారు. జెసిబి ఎదుట కాళ్ల కృష్ణ బైఠాయించి, నిరసన తెలిపాడు. దీంతో అధికారులు, నిర్వాసితుడు మధ్య కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. తక్షణమే అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అంతవరకు ఫెన్సింగ్ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశాడు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఉంజల్ సేవ





**అనకాపల్లి, పెన్ సత్తా, పిబ్రవరి 20:**గౌరీ పంచాయతన దేవస్థానం నందు గౌరీ పరమేశ్వరుల శుక్రవారం213 వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు. అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్యనారాయణ శాస్త్రి , వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో మళ్ల అప్పారావు రఘురాజ్ అరుణ దంపతులు, శ్రీకరసతీష్, పర్ధ పవన్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అతిథులు గౌరీ గీత మహిళా మండలి,సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## నూకాంబికకు మంగళ సూత్రాలు బహుకరణ





**అనకాపల్లి, పెన్ సత్తా, పిబ్రవరి 20:**ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెం లో వెలిసి యున్న నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం విశాఖపట్నం చిన్న వాల్టేర్ వాస్తవ్యులు పల్లా వెంకట చంద్రశేఖర్ కుటుంబం అమ్మవారికి రెండు బంగారు మంగళ సూత్రాలను (39-961 గ్రాములు) దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్ అందజేసి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎంకే జోగి నాయుడు
ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,
కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి పాల్గొన్నారు.

## దాతల సహకారంతో నూతన తరగతి భవనం

* ప్రారంభించిన వెంకటేష్



**నక్కపల్లి, పెన్ సత్తా,ఫిబ్రవరి20:**మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో నూతన తరగతి గది భవనాన్ని పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ పాఠశాలలో గత కొంతకాలంగా విద్యార్థులకు తరగతి గదులు చాలక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామ పెద్దలు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు ఆర్థిక సహాయంతో ఒక తరగతి గదిని నిర్మించాలని సంకల్పించారు. అందరి సహకారంతో పాఠశాల ఆవరణలో ఒక శాశ్వత తరగతి గదిని నిర్మించారు. హెచ్.ఎమ్.ఎస్ జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఇక్కడి పరిస్థితులను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, గ్రామపెద్దలు బషీర్, తదితరులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు ఎస్పీ

**పాత నేరస్తుడు అరెస్ట్ రూ.30.39 లక్షల విలువైన 16.5 తులాల బంగారం స్వాధీనం**

**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** మునగపాక మండలంలో జరిగిన భారీ గృహ దొంగతనం కేసును అనకాపల్లి జిల్లా పోలీసులు కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి, రికవరీ చేసిన సొత్తును వెల్లడించారు. ఫిబ్రవరి 15 న శివరాత్రి పర్వదినం సందర్భంగా మునగపాక మండలం, గంతవానిపాలెంకు చెందిన కరణం ఉమావతి తన ఇంటికి తాళం వేసి వెళ్లగా, గుర్తు తెలియని వ్యక్తులు బీరువా లోని 17.5 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మునగపాక పోలీసులు కేసు నమోదు చేశారు. పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టి, ఫిబ్రవరి 19 రాత్రి కొక్కిరపల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నాయి. అరెస్ట్ అయిన నిందితుడు కోన రాజేష్ (23), అనకాపల్లి టౌన్ నివాసి. ఇతను పాత నేరస్తుడు అని విచారణలో తేలింది. ఇతని పై గతం లోనూ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు గృహ దొంగతనం కేసులు నమోదయ్యాయి.
?ప్రస్తుతం నిందితుడి నుండి 16.5 తులాల (192.3 గ్రాములు) బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ.30,39,000. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న పటిష్ట చర్యల వల్ల దొంగతనాల కేసులలో రికవరీ శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. 2024 సంవత్సరంలో 46% కేసుల్లో డిటెక్షన్, 60% శాతం ప్రాపర్టీ రికవరీ, 2025 సంవత్సరంలో 59% కేసులలో డిటెక్షన్, 63% ప్రాపర్టీ రికవరీ, ?”2026 సంవత్సరంలో ఇప్పటివరకు నమోదైన రెండు ప్రధాన కేసులలోనూ 100% డిటెక్షన్ 100% ఆస్తి రికవరీ సాధించడం జిల్లా పోలీసుల పనితీరుకు నిదర్శనం అని ఎస్పీ కొనియాడారు.
ఇళ్లకు తాళం వేసి వెళ్లేవారు ఎల్హెచ్ఎంఎస్ సేవలను తప్పనిసరిగా వాడాలి అని ప్రజలకు ఎస్పీ సూచనలు.
ప్రతి వీధిలో, ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరగాళ్లను త్వరగా గుర్తించవచ్చు అని అన్నారు.
ఇంట్లో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉంచడం కంటే బ్యాంక్ లాకర్లను ఉపయోగించడం శ్రేయస్కరం తెలిపారు.
?అతి తక్కువ సమయంలో కేసును ఛేదించిన పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజయరావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు, సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, సిబ్బంది, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ టి.విజయ, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.









# చినదొడ్డిగల్లు హైస్కూల్లో స్వీయ రక్షణపై శిక్షణ





**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి20:**మండలంలో చినదొడ్డిగల్లు హైస్కూల్ లో చిన్నారులకు స్వీయరక్షణ పై శిక్షణా కార్యక్రమాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలాజీ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాణీలక్ష్మీ బాయి ఆత్మ రక్షణ శిక్షణా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 6 నుండి 9 వరకు చదువుతున్న విద్యార్థినిలకు కరాటే నేర్పించేందుకు ఇద్దరు శిక్షకులను నియమించడం జరిగినదన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమగ్ర శిక్షాణా వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో 126 మంది బాలికలకు స్వీయరక్షణలో శిక్షణ ఇచ్చారన్నారు. ప్రతి విద్యార్థి ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రావీణ్యం సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు రాజేష్, సతీష్ ఉపాధ్యాయులు ఏడిద వెంకటరమణ ,షైనాజ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాలు పెంపుదలపై ఈనారి లకు శిక్షణ



**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీవనోపాదుల సర్వే లో ఈనారి ల ఎంపిక,శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. మత్స్యకార గ్రామం రాజయ్యపేటలో జరిగే జీవనోపాదుల సర్వేలో ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే ప్రధానంగా లక్ష్యం ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకోవడం, జీవనోపాధికి సంబంధించిన నైపుణ్యాలను పెంచుకునెలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా గ్రూపులో ఉన్న ప్రతి సభ్యురాలు కుటుంబ సభ్యుల ఆదాయ, వ్యయం ఆధారంగా నికర ఆదాయము యాప్ లో వస్తుందని తెలిపారు. దీని ప్రకారం సభ్యులకు అవసరమైన శిక్షణలు, స్కిల్ డవలప్మెంట్, వ్యాపార అభివృద్ధి, ప్రణాళికలు, మార్కెటింగ్ మొదలగు అంశాలపై శిక్షణ ఇచ్చి వారి జీవనోపాదులు మెరుగుదలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే సోమవారం లోపు మండలం లో ఉన్న 2214 సంఘాలు, 22405 మంది సభ్యుల యొక్క కుటుంబాల సర్వే 220 మంది ఈనారీ లతో చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి సన్యాసిరావు వివో ఏలు మణి, రాజు, మల్లేశ్వరి ఈనారీలు పాల్గొన్నారు.

# వాహనదారులకు హెల్మెట్,సీటు బెల్టు తప్పనిసరి

**చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్**

**బాపట్ల,పెన్ సత్తా,ఫిబ్రవరి 20:**బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు బాపట్ల జిల్లా,బాపట్ల నియోజకవర్గం,చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ చర్యలు చేపట్టారు. శుక్రవారం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశానుసారం వాహనాల తనిఖీ నిర్వహించిన ఆయన వాహనదారులకు హెల్మెట్,సీటు బెల్టు ధరించడం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ హెల్మెట్,సీటు బెల్టు లేని వాహనదారులకు అపరాధ రుసుము విధించారు.



# షటిల్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు.




**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 20:** మండలం లోని తాణాం గ్రామంలో గ్రామ దేవత పరదేశిమాంబ జాతరను పురస్కరించుకుని గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక ఎంపీటీసీ రొంగలి సునీత గోపాలకృష్ణ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి షటిల్ పోటీలను మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటే జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఇలాంటి పోటీలు యువతలో క్రమ శిక్షణను, పట్టుదలను పెంచుతాయని ఆయన ఆకాంక్షించారు. జాతర కోలాహలంలో క్రీడా స్ఫూర్తిని నింపిన నిర్వాహకుల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సిఐ మల్లికార్జున రావు, తెదేపా సీనియర్ నాయకులు అట్టా సన్యాసి అప్పారావు, ఇందల కొండలరావు, కలిదిండి రామకృష్ణ రాజు, తెదేపా యువ నాయకులు మేడిశెట్టి బాలాజీ నాయుడు, పయిల చినఅక్కు నాయుడు, లోకి రెడ్డి అభి నాయుడు, పయిల ప్రసాద్, భోజంకి అప్పల నాయుడు, బండారు వీరునాయుడు, గొర్లి శ్రీను, తానం తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



- నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్

**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 20 :** పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం నక్కపల్లి ఎస్ ఐ సహీబా అంజుమ్ మహిళా పోలీస్ గాయత్రి లతో కలిసి స్థానిక డా. అంబేద్కర్ గురుకులం బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి శ్రీనివాస్ విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, పోక్సో చట్టానికి సంబంధించిన తన అనుభవాలను వివరించారు. పిల్లలపై లైంగిక నేరాల నివారణలో పోక్సో చట్టం ఎంత శక్తివంతమో, దాని కింద ఉన్న కఠినమైన శిక్షల గురించి సంక్షిప్తంగా వివరణ ఇచ్చారు. పలు ముఖ్యాంశాలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలలపై లైంగిక దాడుల నివారణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు,
విద్య యొక్క ప్రాముఖ్యత, నైతిక విలువలు తెలియజేశారు.
విద్యార్థినులు తమ చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎలాంటి అనుచిత ప్రవర్తన ఎదురైనా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.
కార్యక్రమం అనంతరం శ్రీనివాస్, నక్కపల్లి సీఐ మురళి గారు పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. సమీప హైవేపై రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా, హైవే వైపు కూడా కవరయ్యే విధంగా అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు.
ఈ కార్యక్రమాన్ని విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది అభినందించారు. పిల్లల భద్రత అవగాహన కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు.

# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి
- ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి నియామక ప్రతాలను అందజేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, పెన్ సత్తా,ఫిబ్రవరి20**
విధుల పట్ల నిబద్ధతతో ఉంటూ, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నియమాక ప్రతాలను అందజేశారు.
ముందుగా జిల్లా రెవెన్యూ శాఖలో విధులను నిర్వహిస్తున్న 15 మంది నాలుగో తరగతి, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించిన సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది విషయ పరిజ్ఞానాన్ని, విధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, డ్రాఫ్టింగ్, కంప్యూటర్ వినియోగంపై పట్టు సాధించాలని సూచించారు. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరుచుకొని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజా సేవలో ముందుండాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.
ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.
ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు.
కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా అభినందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. “కష్టానికి తగిన ప్రతిఫలం లభించినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది” అన్నారు. ఒకేసారి 15 మందికి పదోన్నతులు లభించడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది.
ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కలెక్టరేట్ యూనిట్ సభ్యులు మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా సమాఖ్య సమావేశం

- ముఖ్య అతిధి గా పాల్గొన్నడి అర్ డీ ఏ , పిడి.విద్యాచందన.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి పెన్ సత్తా,ఫిబ్రవరి20**భద్రాద్రి జిల్లా మహిళా సమాఖ్య సమావేశం చుంచుపల్లి మండల సమాఖ్య కార్యాలయం నందు నిర్వహించబడింది.ఈ సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం. విద్యాచందన ముఖ్య అతిధి గా హాజరై జిల్లా సమాఖ్య సభ్యులకు సర్ఫ్ ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయటం జరిగింది. ముఖ్యంగా ప్రాజెక్ట్ ద్వారా సంఘ సభ్యులకు ఇచ్చిన సి. ఐ. ఎఫ్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ డబ్బును 100% రిపేమెంట్ చేయించాలని ఆదేశించారు. పి ఎం కె ఎస్ వై ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలను గ్రౌండింగ్ పూర్తచేయాలని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న యూనిఫామ్ లు స్కూల్ విద్యార్థులకే కాకుండా ప్రభుత్వం ఈసారినుండి ఆర్టీసీ డ్రైవర్స్, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్ డిపార్మెంట్ కు సంబందించిన యూనిఫామ్ లు కూడా మహిళా సంఘాలకే ఇస్తుందని, యూనిఫామ్ లు కొలతల ప్రకారం మంచిగా కుట్టాలని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా నడుస్తున్న ధాన్యం కొనుగోలు సెంటర్స్ మంచిగా నడపాలని, వచ్చే సీజన్ కి ఇంకా ఎక్కువ సెంటర్లు పెట్టటానికి ముందుకు రావాలి అని చెప్పారు. జిల్లాలో మంజూరైన గ్రామ సంఘ భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.జిల్లాలో 10 వ తరగతి విద్యార్థులందరు బాగా చదివి 100% పాస్ అయ్యేలా ప్రతీ గ్రామం లోను వివో ఏ గ్రామ సంఘ పాలక వర్గ సభ్యులు బాధ్యత తీసుకోవాలి అని ఆదేశించారు.గ్రామాల్లో 10 వ తరగతి, ఇంటర్, ఐ. టి. ఐ, పూర్తి చేసిన 30 సంవత్సరాల లోపు వయసున్న యువతీ యువకుల వివరాలు డి ఆర్ డి ఎ కు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డి.ఆర్.డి. ఓ. నీలేశ్ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సోయం సుజాత,అన్ని మండల సమాఖ్యల అధ్యక్షులు, డీపీఎం ఎన్నీఎఫ్ , ఆర్ ఎం , ఎస్ ఎన్ , ఎపిఎం లు, అన్ని మండలాల అకౌంటెంట్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన వలిగొండ నాయకులు.




**వలిగొండ మండలం పెన్ సత్తా,ఫిబ్రవరి20**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నాయకులు వలిగొండ మండలం కురుమ సంఘం అధ్యక్షులు కునపురి శంకర్, నాతాలగూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం వీరు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే నివాసంలో కలుసుకొని శాలువాతో సన్మానం చేసినారు.

# మాపంట పొలాలకు మల్లన్న సాగర్ నీటినీ కాలువ ద్వారా అందించాలని, రోడ్డుపై రైతులు ధర్నా



**చేగుంట: పెన్ సత్తా,ఫిబ్రవరి20**చేగుంట మండలం పోలిమామిడి కిష్టాపూర్ గ్రామం వద్ద నిజాంపేట్ మండల్, కల్వకుంట వెంకటాపూర్ గ్రామ రైతులు తమ పంట పొలాలకు మల్లన్న సాగర్ కాలువ నుండి తమ గ్రామానికి కాల్వ ద్వారా నీరు ఇవ్వాలని , మందు డబ్బాలతో రామాయంపేట టూ దౌల్తాబాద్ వెల్లే రహదారి పైన రాస్తారో నిర్వహించారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, తాసిల్దార్ శివప్రసాద్, ఇరిగేషన్ ఏ ఈ,మమత సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి త్వరలోనే మీకు న్యాయం చేస్తామని తెలపడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

# ఆ ఉద్యోగులకు నోటీసులు పంపుతోన్న ఐటీ శాఖ




ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు బిగ్ అలర్ట్. హై-శాలరీ ఉన్న కొంత మంది ఉద్యోగులకు ఐటీ శాఖ నుంచి నడ్జ్ నోటీసులు అందుతున్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసే సమయంలో వెల్లడించని ఆదాయాలు, క్రిప్టో లాభాలు, ఈఎస్ఓపీ లాభాలు, విదేశీ ఆస్తులు, ఆదాయాల వంటి అంశాల్లో లోపాలను సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఈ నోటీసులను ఐటీ శాఖ జారీ చేస్తోంది. ఇది ఒక మంచి అవకాశంగా చూడాలని, ఏవైనా ఆస్తుల వివరాలు మర్చిపోయి ఉంటే సరిచేసుకుని స్వచ్ఛందంగా ట్యాక్సులు చెల్లించాలని సూచిస్తోంది. కఠిన చర్యలకు ఎదుర్కోక ముందే స్వచ్ఛందంగా తమ పొరపాట్లు, తప్పులను సరిచేసుకునేందుకు ఇది చివరి అవకాశమని అధికారులు హెచ్చరించారు.ఒకే రాజకీయ పార్టీకి లేదా వివిధ స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు ఇచ్చేందుకు కొందరు ట్యాక్స్ పేయర్లు ఒకే చార్టర్డ్ అకౌంటెంట్ సేవలు ఉపయోగిస్తున్నట్లు ఐటీ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో సంబంధిత సీఏలపై సైతం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. ప్రస్తుతానికి మల్టీనేషనల్ కంపెనీల సీఈఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు సహా ఉన్నతాధికారులకు ఈ నోటీసులు పంపించినట్లు తెలిపింది. భారీ పెనాల్టీలు విధించే ముందు తమ ఐటీఆర్‌లోని లోపాలను సరిచేసుకోవాలని కోరింది. అధిక ఆదాయ వర్గాల ఐటీ రిటర్నులను సమీక్షించగా ఈ ఆదాయాల్లో వ్యత్యాసాలు గుర్తించినట్లు ఐటీ శాఖ తెలిపింది. గైడ్ అండ్ ఎనేబుల్ (నడ్జ్) కార్యక్రమంలో భాగంగా సవరించిన ఐటీఆర్ ఫైల్ చేయాలని సూచిస్తోంది. నడ్జ్ నోటీసు అంటే డీఐఎన్ నంబర్‌తో వచ్చే అధికారిక పన్ను నోటీసు కాదని ట్యాక్స్ పేయర్లు గుర్తించాలి. కేవలం తమ పొరపాట్లను సరిచేసుకునేందుకు ఇచ్చే ముందస్తు హెచ్చరిక. ఐటీఆర్‌లో ప్రకటించిన ఆదాయం, ఆస్తులు సరైనవేనవే అయితే డీఐఎన్ నంబర్‌తో అధికారిక ఐటీ నోటీసు వచ్చే వరకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని పన్ను నిపుణులు చెబుతున్నారు. నడ్జ్ నోటీసులు అందిన ట్యాక్స్ పేయర్లు తమ ఐటీ రిటర్నులను మరోసారి సమక్షించుకోవాలి. పూర్తి లావాదేవీల వివరాలు సేకరించాలి. అవసరమైతే సెక్షన్ 139 (8ఏ) కింద అప్డేటెట్ రిటర్న్ ఫైల్ చేయాలి. వడ్డీతో పాటు అదనపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

# అనిల్ అంబానీకి ఈడీ తాజా సమన్లు



ఈ నెల 26న విచారణకు హాజరుకావాల్సిందిగా రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజా సమన్లు జారీ చేసింది. ఈ వారంలో ఆయన విచారణకు గైర్హాజరు కావడంతో, ఈడీ తాజా సమన్లు ఇచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నెల 10, 17 తేదీల్లో రెండు సార్లు విచారణకు అనిల్ అంబానీ భార్య టీనా అంబానీ కూడా గైర్హాజరు అయ్యారు. ఆమెకు ఈడీ తాజా సమన్లు ఇచ్చిందా, లేదా అనేది స్పష్టత లేదు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద వేర్వేరుగా వాంగ్మూలాన్ని నమోదుచేయడానికి అనిల్, టీనాలను పిలిచినట్లు ఈడీ అధికారులు తెలిపారు. 2025 ఆగస్టులో అనిల్ అంబానీ ఒకసారి ఈడీ విచారణకు హాజరయ్యారు. అనుమతి లేకుండా భారత్ విడిచివెళ్లను: ముందస్తు అనుమతి లేకుండా తాను దేశం విడిచి వెళ్లనని సుప్రీంకోర్టులో హామీ పత్రాన్ని అనిల్ అంబానీ దాఖలు చేశారు. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్‌నకు సంబంధించి రూ.40,000 కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసంపై ప్రభుత్వ ఏజెన్సీలు జరుపుతున్న విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన తెలిపారు. తాను దేశం విడిచి పారిపోయే వ్యక్తిని కాదని, చట్టపరమైన ప్రక్రియ నుంచి తప్పించుకునే ఉద్దేశం తనకు లేదని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో అనిల్ అంబానీ పేర్కొన్నారు.

# సీ-390 మిలీనియం విమానాల కోసం ఎంఆర్‌ఓ కేంద్రం




మహీంద్రా గ్రూప్‌తో కలిసి భారత్‌లో విమానాల నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయెర్ గురువారం ప్రకటించింది. భారత వాయుసేన (ఐఏఎఫ్) మీడియం ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంటీఏ) ప్రోగ్రామ్ కోసం ఎంబ్రాయెర్ సీ-390 మిలీనియం విమానాలు ఎంపికైన నేపథ్యంలో, ఈ ప్రకటన వెలువడింది. స్థానికీకరణ వ్యూహంలో భాగంగా ఎంఆర్‌ఓ కేంద్రాన్ని ఎంబ్రాయెర్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రతిపాదిత కేంద్రం సీ-390 విమానాలకు పూర్తి తోడ్పాటు అందిస్తుందని, తద్వారా విమానాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని ఎంబ్రాయెర్ తెలిపింది. బేస్, హెవీ మెయింటెనెన్స్, నిర్మాణాత్మక తనిఖీలు, పరీక్షలు, విడిభాగాల మరమ్మతు, ఓవర్‌హాల్, ఏవియానిక్స్ సపోర్ట్, శిక్షణ వంటి పూర్తి స్థాయి సేవలను ఈ కేంద్రం అందిస్తుందని పేర్కొంది. భారత భవిష్యత్ రవాణా విమాన అవసరాలకు సీ-390 మిలీనియంను అద్భుత పరిష్కారంగా మలచడానికి రెండు సంస్థలు కట్టుబడి ఉన్నాయని వివరించింది. భారత్‌లో సీ-390 మిలీనియం మల్టీ-మిషన్ మిలిటరీ రవాణా విమానాలను ఉత్పత్తి చేయడానికి గత ఏడాది అక్టోబరులో ఎంబ్రాయెర్, మహీంద్రా గ్రూప్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి.

# ఏఐ రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.10 లక్షల కోట్లు పెట్టుబడి



దేశీయ అతిపెద్ద ప్రైవేట్ రంగ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీ పెట్టుబడుల ప్రకటన చేసింది. అత్యంత వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) రంగంలో ఏకంగా రూ.10 లక్షల కోట్లు పెట్టుబడిగా పెడతామని సంస్థ అధినేత ముఖేశ్ అంబానీ వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఆయన ఈ ప్రకటన చేశారు. రిలయన్స్, జియో కలిసి వచ్చే ఏడేళ్ల కాలంలో ఈ పెట్టుబడులు పెట్టనున్నాయని అంబానీ తెలిపారు. ఏఐలో తాము కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నాం. దేశవ్యాప్తంగా ప్రజలకు ఏఐని తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్టు ముఖేశ్ అంబానీ చెప్పారు. మనదేశం కొత్త ఏఐ యుగంలోకి ప్రవేశించడానికి అవసరమైన సహాయం చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. జియో మొబైల్ డేటా, ఇంటర్నెట్‌ను చాలా చౌకగా ఇచ్చినట్లుగానే, ఇప్పుడు ఏఐ టెక్నాలజీని చాలా తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంచాలని ఆశిస్తోంది. జియో ఇంటెలిజెన్స్ దేశీయ స్వంత శక్తివంతమైన కంప్యూటర్ వ్యవస్థలను నిర్మిస్తుందని ముఖేష్ అంబానీ స్పష్టం చేశారు. దీనిద్వారా భారత్ ఏఐ టెక్నాలజీ కోసం ఇతర దేశాలపై పూర్తిగా ఆధారపడవలసిన అవసరం ఉండదన్నారు. జియో అత్యుత్తమ ప్రపంచ టెక్ కంపెనీలతో కలిసి పనిచేస్తుంది. కానీ వారి నుంచి ఏఐ టెక్నాలజీని కొనుగోలు చేయడానికి బదులుగా, జియో వారితో కలిసి ఏఐ భవిష్యత్తును నిర్మించి, రూపొందించాలనుకుంటోందని ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు.

## వీకెండ్ వేళ మార్కెట్లకు లాభాల కళ..

# 82,800 దాటిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, మెటల్ రంగ షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో సూచీలు రాణించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 316 పాయింట్లు లాభపడి 82,814 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 116 పాయింట్లు పెరిగి 25,571 వద్ద ముగిసింది. రంగాల వారీగా చూస్తే, ఐటీ, మీడియా మినహా మిగిలినవన్నీ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.98 శాతం నష్టపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్ సూచీ 1.68 శాతం, మెటల్ సూచీ 1.25 శాతం చొప్పున లాభపడ్డాయి. పవర్, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కూడా కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, మార్కెట్ బ్రెడ్త్ మాత్రం ప్రతికూలంగా ఉంది. 2,043 షేర్లు లాభపడగా, 2,511 షేర్లు నష్టాల్లో ముగిశాయి. రోజు ప్రారంభంలో ఒడుదొడుకులకు లోనైనప్పటికీ, తక్కువ స్థాయిల వద్ద నాణ్యమైన షేర్లను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో మార్కెట్లు పుంజుకున్నాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా-ఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు, మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్ కొంత రేంజ్-బౌండ్‌లోనే ఉండవచ్చని వారు అంచనా వేస్తున్నారు. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.02 శాతం బలపడి 90.99 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ కీలకమైన 61,200 స్థాయి పైన ముగియడం సానుకూల సంకేతమని, 61,000 స్థాయి కీలక మద్దతుగా, 61,350-61,400 స్థాయి తక్షణ నిరోధకంగా పనిచేయవచ్చని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ఫోన్‌పేలో రూ. 5 వేల వరకు పిన్ నంబర్ అక్కర్లేదు




యూపీఐ చెల్లింపుల కోసం ఫోన్‌పే వాడుతున్న కస్టమర్లకు భారీ గుడ్‌న్యూస్. తక్కువ మొత్తంతో లావాదేవీలు చేసేవారు ఇకపై ప్రతి ట్రాన్సాక్షన్‌కు పిన్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సిన అవసరంలేదు.దేశీయ దిగ్గజ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ గురువారం యూపీఐ చెల్లింపుల కోసం సరికొత్తగా బయోమెట్రిక్ అథెంటికేషన్‌ను ప్రారంభిస్తున్నట్టు వెల్లడించింది. కస్టమర్లు తమ స్మార్ట్‌ఫోన్ నుంచి ఫింగర్‌ప్రింట్, ఫేస్ ఐడీ ద్వారా లావాదేవీలను పూర్తి చేసేందుకు వీలు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. ఈ ఫీచర్ రూ. 5,000 వరకు లావాదేవీలకు వేగవంతమైన 'వన్-టచ్ ' పేమెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ప్రస్తుతం రూ. 5,000 వరకు యూపీఐ చెల్లింపులకు బయోమెట్రిక్‌ను ఉపయోగించవచ్చు. ఈ పరిమితి దాటిన మొత్తం లావాదేవీలకు కస్టమర్లు పిన్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఈ పరిమితి ముఖ్యంగా స్నేహితులు, కుటుంబసభ్యులు, దుకాణాల్లో ఎక్కువగా ఉపయోగపడుతుంది. రద్దీ ఉన్న ప్రదేశాల్లో, తక్కువ సమయంలో లావాదేవీలను పూర్తి చేయాల్సి వచ్చినప్పుడు ఈ ఫీచర్ ఎంతో ఉపయోగపడుతుందని, ఎవరైనా మన పిన్ నంబర్‌ను చూస్తారనే ఆందోళన ఉండదని ఫోన్‌పే అభిప్రాయపడింది. ఈ ఫీచర్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి ఫోన్‌పే యాప్‌లోని ప్రొఫైల్‌లో మేనేజ్ పేమెంట్స్ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. బయోమెట్రిక్ పేను ఎంచుకుని, బ్యాంకు అకౌంట్‌ను ఎనేబుల్ చేయాలి. ఆ తర్వాత యూపీఐ పిన్, బయోమెట్రిక్ ద్వారా వన్-టైమ్ సెటప్‌ను పూర్తి చేయడమే. అయితే, ప్రస్తుతానికి ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులోకి తెచ్చామని, త్వరలో ఐఓఎస్ యూజర్లకు కూడా అందించనున్నట్టు కంపెనీ పేర్కొంది.

# దేశంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ తీసుకురానున్న ఈప్లేన్ కంపెనీ



ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్, ల్యాండింగ్ (ఈవీటోల్) విమానాలను దేశీయంగా అభివృద్ధి చేసిన ఈప్లేన్ కంపెనీ గ్లోబల్ టెక్ దిగ్గజం ఎన్విడియాతో కీలక భాగస్వామ్యం కుదుర్చుకుంది. కంపెనీల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దేశీయ మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ ఈ200ఎక్స్‌ను నిర్మించడానికి ఎన్విడియాతో కలిసి పనిచేసినట్లు గురువారం ప్రకటనలో తెలిపింది. ఈ భాగస్వామ్యంలో ఆర్థిక పరమైన అంశాలు ఉండవని, పూర్తిగా మేధో సహకారంపై మాత్రమే ఆధారపడి ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఈప్లేన్ ఈ200ఎక్స్ విమానాల తయారీలో డిజిటల్ ట్విన్ అంటే ఈ విభాగం డిజిటల్ కాపీని సృష్టించడానికి ఎన్విడియా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు. ఈ వర్చువల్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కంప్యూటర్‌లో పరీక్షిస్తారు.ఇది సెన్సార్ ఫెయిల్యూర్, ఢీకొనే ప్రమాదాలను డిజిటల్‌గా టెస్ట్ చేస్తారు. దీనివల్ల డబ్బు ఆదా అవడమే కాకుండా రిస్క్‌ను తగ్గిస్తుంది. ఎన్విడియా ఈప్లేన్ సురక్షితంగా ఎగరడానికి అవసరమైన ముఖ్యమైన సాఫ్ట్‌వేర్‌ను అందిస్తుంది. నిజ జీవితంలో ఈ పరీక్షలు నిర్వహించాలంటే ఎక్కువ ఖర్చు అవుతుంది, పైగా రిస్క్ ఎక్కువ. సమయం కూడా ఎక్కువ కావాల్సి ఉంటుంది. అందుకే కంపెనీ ఈ విధమైన వర్చువల్ టెస్టింగ్‌కు ప్రాధాన్యత ఇస్తుంది. దీనివల్ల విమానాన్ని లక్షల కిలోమీటర్లు వర్చువల్‌గా ఎగరేలా చేయవచ్చు. సిమ్యులేషన్‌లను ఉపయోగించి విమాన సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తారు.

పెన్ సత్తా

# ఎడిటోరియల్

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రముఖుల బాగోతాలు

కొంతకాలంగా ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ నేడు వార్తలలోని వ్యక్తి. అమెరికాలో ఒక నేరసామ్రాజ్య అధినేత. ఏకంగా 33 వేల చదరపు అడుగుల దీవి ఆయన సొంతం. న్యూయార్క్ నగరంలో అత్యంత ఖరీదైన విలాసవంతమైన భవనం నిర్మించుకున్నాడు. ఆ దేశంలో పేరున్న ఆర్థిక వ్యాపారవేత్త. ఎంతోమంది దేశాధ్యక్షులతో, ప్రధానమంత్రులతో ఎంతో సాన్నిహిత్యం, సత్సంబంధాలు నెరపిన చరిత్ర ఆయనకే సొంతం. ఒక ఆర్థిక వ్యాపారస్థుడికి ఆ స్థాయి అంతర్జాతీయ సంబంధాలు నెలకొల్పుకోవడం, నిలబెట్టుకోవడం ఆశ్చర్యమే. కానీ అది ఎప్‌స్టీన్‌కే సాధ్యం. ఆయన కార్యకలాపాలు ఆ విధంగా ఉండేవి. అతడి జీవితం మొత్తం అధికారం, సెక్స్, నేరం, రాజకీయాల చుట్టే తిరిగేది. అందుకే ఆయన మరణించి ఏడేళ్లు అవుతున్నా ఇంకా వార్తల్లో నిలిచి ఉన్నాడు. అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైనాడు. దేశాధినేతల వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేశాడు. వారు విమర్శలపాలై, వారి పదవికి ఎసరుపెట్టే విధంగా ఉన్న చరిత్ర ఆయనది. చివరికి ఆయనతో సంబంధాలు ఉన్నవారు, వారి కుటుంబ సభ్యుల చేతనే విమర్శలకు గురవుతున్న పరిస్థితి. ఇంతగా ప్రపంచం మొత్తాన్ని కదిలించి వేస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్స్ నిజంగా తెలుసుకోదగినవే.

జెఫ్రీ ఎప్‌స్టీన్ మీద మొదట 1996లో మరియ ఫార్మర్ అనే మహిళ తన అక్కాచెల్లెళ్ల నగ్న ఫోటోలను దొంగిలించాడని కేసు నమోదైనా విచారణ జరగలేదు. కానీ 2005లో మరొక మహిళ తన 14 ఏళ్ల సవతి కూతురిని ఎప్‌స్టీన్ ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో రేప్ చేసినట్లు ఆరోపించింది. అమెరికన్ విచారణ సంస్థ ఎఫ్‌బిఐ మరో 35 మంది ఆడపిల్లల కథలు కూడా గుర్తించి 2008లో ఎప్‌స్టీన్‌ను శిక్షార్హుడిగా గుర్తించింది. కానీ విచిత్రంగా ఎక్కడా జరగని నాన్ ప్రాసిక్యూషన్ అగ్రిమెంట్ జరిగింది. కేవలం 18నెలలు మాత్రమే ఆయన జైలులో ఉన్నాడు. అంతేకాదు ఆ రకమైన శిక్ష తగ్గించబడింది. ఆ అగ్రిమెంట్ ప్రకారం పగటిపూట అతడు బయట తిరగవచ్చు. రాత్రిపూట మాత్రమే జైలు శిక్ష అనుభవిస్తాడు. మళ్లీ తన వ్యాపారాన్ని నేర సామ్రాజ్యాన్ని విస్తరింపచేశాడు. అనేక దేశాధినేతలు, వ్యాపారవేత్తలు, శాస్త్రజ్ఞులు, హాలీవుడ్ నటులు ఆయన ఆహ్వానం మేరకు కలవగా వారికి అమ్మాయిలను ఎర చూపి వారితో సంబంధాలు నెలకొల్పుకున్నాడు. ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు అందులో భాగమయ్యారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, ఎలాన్ మస్క్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, లండన్ యువరాజు వంటి ప్రముఖులు సైతం ఆయనచే ప్రభావితం అయ్యారు. భారతదేశం నుండి ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి హారీదీప్ సింగ్ పూరి, ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ పేర్లు కూడా ఈ ఫైల్స్‌లో ఉండడం గమనార్హం. 2014లో భారతీయ జనతా పార్టీలో చేరిన హరిదీప్ సింగ్ 2017లో నరేంద్ర మోడీ మంత్రివర్గంలో చేరాడు. అంతకు ముందు ఒక ఐఎఫ్ఎస్ అధికారి అయిన పూరి రాయబారిగా పనిచేశాడు. కానీ పెట్రోలు సహజవాయువుల శాఖ మంత్రి అయిన తర్వాత అనేక మెయిల్స్, చాట్ చేసినట్లుగా ఈ ఫైల్స్‌లో బయటపడినాయి. తాను కేవలం సాంకేతిక విషయాలపైనే ఈ విధంగా ఆయనతో మెయిల్స్, చాట్ చేసినట్లు పూరి బుకాయిస్తున్నాడు. అంతకుముందు 2013 వరకు పూరి భద్రతామండలి సభ్యుడు కూడా. ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కూడా మార్చి 2017లో ఎప్‌స్టీన్‌తో లావాదేవీలు జరిపినట్లు ఫైల్స్ పేర్కొంటున్నాయి. అందుకు ప్రతిగా భారతీయ మార్కెట్‌కు కట్టబెట్టడానికే ప్రయత్నాలు జరిగాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విదేశీ విధానంలో మార్పు కూడా కేవలం అతడి వల్లనే కలిగినట్లు విమర్శలు ఉన్నాయి. ఆ ఫైల్స్‌లో ఆ రకమైన ఆధారాలు ఉన్నాయి. అప్పటివరకు పాలస్తీనా, ఇజ్రాయెల్ విషయంలో పాలస్తీనాను సమర్థిస్తూ వచ్చిన మోడీ అమెరికా అధ్యక్షుడితో చర్చల అనంతరం తన విధానాన్ని మార్చుకొనడం జరిగింది. ఇజ్రాయెల్‌ను సమర్థించడంలో ఎప్‌స్టీన్, డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి మేరకే ఆ విధంగా జరిగినట్లు ఈ ఫైల్స్ ద్వారా తెలుస్తున్నది. ఈ విధంగా ఎప్‌స్టీన్ అనేక విధాలుగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తారంగా వాడుకుంటూ అనేక దేశాలను ప్రభావితం చేశాడు. ఇంతటి మహా సామ్రాజ్య నిర్మాత ఎప్‌స్టీన్ 2019లో మాన్‌హట్టన్ జైలులో మరణించాడు. ప్రపంచంలోని పెద్దల బండారం బయటపడకుండా ఉండటానికి అతడిని చంపారని కూడా ఒక విమర్శ లేకపోలేదు. అతడి సహచరి, నిందితురాలు మాక్స్వెల్ కూడా 2021లో జైలు శిక్షకు గురైంది. జనవరి 30, 2026 నాడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ అమెరికా విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్ మూడు లక్షల పేజీల డాక్యుమెంట్. 1,80,000 ఫోటోలు 2000 వీడియోలతో కూడినది. 300 గిగా బైట్ల సమాచారం ఈ ఫైల్స్‌లో నిక్షిప్తమై ఉంది. నవంబర్ 18, 2025లో ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్‌ఫరెన్సీ చట్టాన్ని ఆమోదించి దశలవారీగా ఈ ఫైల్స్ ను విడుదల చేయడంతో అనేక వాస్తవాలు వెలుగులోకి రావడంతో ప్రపంచం నివ్వెరపోయింది.

డొనాల్డ్ ట్రంప్, ఎప్‌స్టీన్‌ల మధ్య సంబంధం 1980 చివర నుండి నడుస్తూ వస్తున్నది. ఎప్పుడు కూడా మంచి అందమైన అమ్మాయిలను తనలాగే ఎప్‌స్టీన్ ఇష్టపడేవాడని ట్రంప్ అభివర్ణించాడు. ఈ ఫైల్స్‌లో ఎవరి పేరు ఉటంకించబడిన వారికి అది అవమానమే. ట్రంప్ నుండి ప్రయోజనాల కోసం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును కలిసినట్లు అర్థమవుతున్నది. కానీ జాతీయ స్థాయి ప్రధానస్రవంతి మీడియా మాత్రం నోరు మెదపడం లేదు. ఈ ఫైల్స్‌లో మోడీ పేరు అనేక సార్లు చెప్పబడింది. ఇజ్రాయెల్‌ను మొట్టమొదటగా సందర్శించిన భారత ప్రధానిగా మోడీ చరిత్రలోకి ఎక్కారు. అమెరికా మెడలు వంచాం అని బయటకు బీరాలు పలికే మన ప్రధాని ఈ విధంగా ట్రంప్ నుండి ఏవో ప్రయోజనాలు ఆశించి ఈ విధంగా ఈ ఫైల్స్‌లో దొరికిపోవడం జరిగింది. 2016లో రాఫెల్ డీల్ జరిగింది. అప్పటివరకు యుద్ధ విమానాల తయారీలో ఏమాత్రం అనుభవం లేని కొత్తగా పుట్టుకొచ్చిన రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్‌కు ఇజ్రాయెల్‌కు 51:49 నిష్పత్తిలో ఈ డీల్ కుదిరింది, టెండర్ దక్కింది. ఈ విషయాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు కూడా ధ్రువీకరించడం జరిగింది. ఫిబ్రవరి 2017 నుండి ఎప్‌స్టీన్, అనిల్ అంబానీ మధ్య సత్సంబంధాలు పెరిగాయి. ఈ విధంగా ఎప్‌స్టీన్ ఫైల్స్ దేశవిదేశాల్లో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది.

ఒక నేరచరిత్ర కలిగిన వ్యక్తి అందమైన టీనేజ్ అమ్మాయిలను ప్రముఖులకు చేరవేస్తూ అట్టి వ్యక్తులతో సంబంధాలు నెలకొల్పుకొని రాజకీయంగానూ, ఆర్థికంగానూ బలపడ్డాడు. దురదృష్టవశాత్తు మన దేశ ప్రధాని, ఒక మంత్రి, ఒక బడా పారిశ్రామికవేత్త ఈ ఫైల్స్‌లో అనేక మార్లు పేర్కొనబడటం మనకు కూడా తలవంపులు కలిగించే విషయం. దేశ రక్షణ కొనుగోళ్లకు సంబంధించిన రాఫెల్ డీల్‌లో కూడా ఎప్‌స్టీన్ పాత్ర చాలా గణనీయమని ఈ డాక్యుమెంట్స్ ద్వారా తెలుస్తున్నది. ఇంతకాలంగా అణచివేతకు గురవుతున్న పాలస్తీనాకు నైతిక మద్దతునిచ్చిన మన దేశం అకస్మాత్తుగా తన విధానాన్ని మార్చుకొని ఇజ్రాయెల్‌కు మద్దతు పలకడం కేవలం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించడానికి అనేది సుస్పష్టం. ప్రముఖులకు, దేశాధినేతలకు అమ్మాయిలను ఎరవేసి తన వ్యాపార విస్తరణ చేసుకుంటూ దేశాధినేతలతో ఇతడు పరిచయాలు పెంచుకున్న విధానం కచ్చితంగా అనుమానించదగినదే. ఒక మామూలు టీచర్‌గా తన జీవితాన్ని ప్రారంభించి ప్రపంచ నేతలకు యువతులను ఉపయోగించి లోబరుచుకున్న నీచ వ్యక్తి నేడు భౌతికంగా లేకపోయినా అతని ఫైల్స్ దేశదేశాల్లో భూకంపం పుట్టిస్తున్నాయి.తన దీవికి ఆహ్వానించి విందులు ఏర్పాటు చేసి దేశాధినేతల మధ్య పరిచయం కలిగించిన ఒక బ్రోకర్ గా మనం ఎప్‌స్టీన్‌ను వర్ణించవచ్చు. రాజకీయ నాయకులు స్వచ్ఛందంగా తమ పదవుల నుండి వైదొలగుతున్న పరిస్థితి నేడు ప్రపంచంలో కనబడుతున్నది కేవలం ఈ ఫైల్స్ లో వారి పేర్లు బయటపడిన కారణంగా మాత్రమే. ఈ ఫైల్స్‌లో 300 మంది ప్రముఖుల పేర్లు ఉన్నాయి. 1200 నుండి 1500 పేర్లు ఏదో ఒక నేరంతో ముడిపడి ఉన్న పరిస్థితి. మొత్తంగా 23,000 మంది పేర్లు ఈ ఫైల్స్ నిండా ఉటకించబడి ఉన్నట్లుగా చెబుతున్నారు. పేర్లు ఉన్న వారందరూ నేరస్థులుగా మనం పరిగణించలేం. కానీ ఫైల్స్‌లో వారి ప్రస్తావన ఉండడం అనుమానాస్పదం, అవమానకరం. బ్రిటన్‌లో ఇద్దరుముగ్గురు రాజీనామా చేశారు. లేబర్ పార్టీ నాయకుడు, ఇంకా ప్రిన్స్ ఆంధ్రు తమ పదవుల నుండి తప్పుకున్నారు. కొందరు బహిరంగంగా క్షమాపణ చెప్పారు. విచారణలు మొదలైనాయి. దర్యాప్తులు కూడా ప్రారంభమైనాయి. అనేక దేశాలలో దేశాధినేతల పీఠాలు కదులుతున్నాయి. అమెరికా, భారత దేశాధినేతలలో మాత్రం చలనం లేదు. సమయం, తేదీలతో సహా ఈ ఫైల్స్‌లో ఆధారాలు ఉండగా, వాటిని మన నేతలు కొట్టి పారవేస్తున్నారు. పవర్ బ్రోకర్ల ద్వారా దళారీల ద్వారా మధ్యవర్తిత్వం నెరపడం దేశానికి సిగ్గుచేటు. అది ముఖ్యంగా దేశ రక్షణ వ్యవహారాలలో కావడం మరింత అనుమానాస్పదం. ఎందుకింత రాజీతత్వం, రాజీ ధోరణి? నేర సంబంధాలు దేశానికి, దేశ రక్షణకు చేటు కలిగించబోతున్నాయి. ఈ దేశంలో ప్రభుత్వాలకు, రాజకీయ నేతలకు ఇంకా విలువలు ఉన్నాయని నిరూపించుకోవలసిన బాధ్యత నేటి పాలకులపై ఎంతైనా ఉంది.

# చేదు లేకుండా కాకరకాయ వెల్లుల్లి కారం ఇలా చేయండి




చాలా మంది కాకరకాయను దూరం పెడతారు. ఎందుకంటే ఇది చేదుగా ఉంటుంది కాబట్టి. కానీ, దీని వలన మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, వెల్లుల్లి కారంతో కాకరకాయను చేసుకుని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది.

**కావాల్సిన పదార్థాలు :** అర కిలో కాకరకాయలు, అర టీ స్పూన్ పసుపు, ఒక టీ స్పూన్ ఉప్పు, ధనియాల పొడి అర టేబుల్ స్పూన్, ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర, 2 టేబుల్ స్పూన్స్ కారం, వెల్లుల్లి, నూనె , రుచికి పడినంత ఉప్పు, కరివేపాకు.

ముందుగా కాకరకాయలు తీసుకుని బాగా కడిగి ముక్కలు చేసుకుని పక్కన పెట్టుకోండి. చేదు పోవడానికి ఉప్పులో ముక్కలను బాగా కడగండి. ఆ తర్వాత దానిలో పసుపు, ఉప్పు వేసుకుని 20 నిమిషాల పాటు ఆ మిశ్రమాన్ని పక్కన పెట్టండి.ఇలా చేస్తే కాకరకాయల్లో ఉండే చేదు మొత్తం పోతుంది. ఇంకా ఆ తర్వాత వీటిని వేయించడానికి కూడా సులభంగా ఉంటుంది. ఇక ఇప్పుడు వెల్లులి కారం కోసం ధనియాలు వేయించి మెత్తగా పొడి పట్టుకోవాలి.ఆ తర్వాత వెల్లుల్లి పాయలు కూడా వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఇక కాకరకాయ ముక్కలు తీసుకుని నీరు లేకుండా పిండి ప్లేట్ లో పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి పాన్ పెట్టి దానిలో నూనె వేసి అది వేడయ్యాక కాకరకాయ ముక్కలను వేసుకుని బాగా వేయించాలి. గరిటేతో వాటిని తిప్పుతూ ఉండాలి. ముక్కలు రంగు మారిన తర్వాత కిందకు దించేయండి. కాకరకాయ ముక్కలు మగ్గిన తర్వాత వెల్లుల్లి కారం, రుచికి సరిపడేంత ఉప్పు, కరివేపాకు వేసి ఐదు నిమిషాలు పాటు అలా ఉంచి కిందకు దించేయండి. అంతే కాకరకాయ వెల్లుల్లి కారం రెడీ.

# మగవారికే గురక ఎక్కువగా ఎందుకు వస్తుంది?

గురక నిద్రకు అంతరాయం కలిగించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. ఇటీవలి కాలంలో 40 ఏళ్లు పైబడిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులు, మహిళలు ఇద్దరూ గురక పెడతారు. కానీ పురుషులు మహిళల కంటే ఎక్కువగా గురక పెడుతుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందనే విషయంలో చాలా మందికి సందేహం వస్తుంది.. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం పురుషుల కంటే మహిళలే 2 నుంచి 3 రెట్లు ఎక్కువగా గురక పెట్టే అవకాశం ఉంది. వయసు పెరిగే కొద్దీ మహిళలు కూడా ఈ సమస్యతో బాధపడుతుంటారు. కానీ పురుషులే మహిళల కంటే ఎక్కువగా ప్రభావితమవుతారు. కాబట్టి దీనికి కారణం ఏమిటి? ఈ సమస్య పురుషులలో ఎందుకు ఎక్కువగా కనిపిస్తుంది? ఢిల్లీలోని మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీలోని ఇఎౕ విభాగం అధిపతి డాక్టర్ రవి మహర్ దీని గురించి మాట్లాడుతూ.. పురుషులు ఎక్కువగా గురక పెట్టడానికి అనేక కారణాలు ఉన్నాయి. పురుషుల గొంతులోని వాయుమార్గం మహిళల కంటే ఇరుకైనది. ఇది నిద్రలో శ్వాస తీసుకునేటప్పుడు ఎక్కువ కంపనానికి కారణమవుతుంది. ఇది గురకకు దారితీస్తుంది. మహిళల్లో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ వంటి హార్మోన్లు వాయుమార్గ కండరాలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. కానీ ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిలు తగ్గడం ప్రారంభించినప్పుడు ఈ సమస్య పెరుగుతుంది. కాబట్టి ఈ సమస్య వయస్సుతో పాటు కూడా పెరుగుతుంది. మరొక కారణం ఏమిటంటే, మహిళలతో పోలిస్తే పురుషుల గొంతు చుట్టుపక్కల కండరాల చుట్టూ ఎక్కువ కొవ్వు ఉంటుంది. ఇది గురక పెరగడానికి దారితీస్తుంది. గురక అంటే వాయుమార్గం స్వల్పంగా మూసుకుపోయినప్పుడు వచ్చే శబ్దం. అంటే ముక్కు, గొంతు పూర్తిగా తెరచుకోకపోవడం. దీనివల్ల గాలి పీల్చినప్పుడు, బయటకు వదిలినప్పుడు మీ గొంతులోని కణజాలాలు



కంపించేలా చేస్తాయి. దీనిని గురక అంటారు. దీనికి ఊబకాయం, టాన్సిల్స్, ముక్కులో నిర్మాణ సమస్యలు, నిద్ర లేకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి. తేలికపాటి గురక సమస్య కాదు. కానీ ఈ సమస్య అధిక కాలం కొనసాగితే ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఎందుకంటే ఇది స్లీప్ అప్నియాకు సంకేతం కావచ్చు. ఈ సమస్యలో నిద్రపోతున్నప్పుడు కొన్ని సెకన్ల పాటు శ్వాస ఆగిపోతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి దీనిని విస్మరించడం సరైనది కాదు.

# రాజ పోషకాలు రాగులు..



రాగి జావ ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్స్, కాల్షియం వంటి పోషకాలతో నిండి ఉంటుంది. ఇది శరీరానికి మంచి శక్తిని అందించి, ఎముకలను బలోపేతం చేస్తుంది. రాగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. కాల్షియం, ఐరన్, ఫైబర్, ప్రోటీన్లతో కూడిన అత్యంత పోషకమైన తృణధాన్యం. అందుకే.. రాగి జావ తాగమని ఆయుర్వేద నిపుణులు చెబుతుంటారు. ఇది అత్యంత ఆరోగ్యకరమైన పౌష్టికాహారం.. రాగిజావ.. అద్భుతమైన శక్తిని ఇస్తుంది. అంతేకాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. ఎముకలను బలోపేతం చేస్తుంది.. బరువు తగ్గడానికి, డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది. ఉదయం పూట బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉండవచ్చు.. ముఖ్యంగా బలహీనంగా ఉన్నవారికి లేదా ఎక్కువ కష్టపడి పనిచేసేవారికి ఇది ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్.. రాగి జావ వంటకాలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడినవి. నేటి తరం ఆహారపు అలవాట్లలో ప్రోటీన్ కొరత సాధారణం అయిన నేపథ్యంలో, ఈ రాగి జావను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వలన శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. రాగిలో పుష్కలంగా ఉండే ఫైబర్, కార్బోహైడ్రేట్స్, కాల్షియం సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇది శరీరానికి తక్షణ శక్తినిచ్చి, ఎముకలను ఉక్కులా దృఢంగా మారుస్తుంది. రాగి జావ, మజ్జిగ రాగి జావలను తయారుచేసుకుని తాగవచ్చు.. ఈ రెండు రకాల జావలు పిల్లల నుండి పెద్దల వరకు ఎవరైనా తీసుకోవచ్చు. ముఖ్యంగా ఎక్కువ శారీరక శ్రమ చేసేవారికి లేదా నీరసంగా, బలహీనంగా అనిపించేవారికి ఈ రాగి జావ ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఉదయం టిఫిన్ చేయలేని లేదా ఏమి చేయాలని తోచని సమయాల్లో ఈ రాగి జావను సులభంగా తయారుచేసుకుని తీసుకోవచ్చు. ఇది భోజనం సమయం వరకు ఆకలిని కూడా నియంత్రిస్తుంది.మొదటగా ఒక పెద్ద గిన్నెలో మూడు టేబుల్ స్పూన్ల రాగి పిండిని తీసుకుని, కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ పిండి ముద్దలు లేకుండా బాగా కలపాలి. ఆ తరువాత, మరో రెండు గ్లాసుల నీళ్లు కలిపి (మొత్తం మూడు గ్లాసుల నీళ్లు), పిండి పలుచగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్టవ్ మీద పెట్టి, జావ అడుగంటకుండా మధ్యమధ్యలో కలుపుతూ ఉడికించాలి. మూడు నుండి నాలుగు నిమిషాల్లో జావ మరగడం ప్రారంభమవుతుంది. పైన వచ్చే నురుగును తీసివేయాలి. జావ కాస్త చిక్కబడే వరకు మూడు నుండి నాలుగు నిమిషాలు మరిగించి, ఐదారు సార్లు రోలింగ్ బాయిల్ అయిన తరువాత స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తరువాత ఇది మరింత చిక్కబడుతుంది. రాగి జావను పలు రకాలుగా తయారు చేసుకోవచ్చు.. స్వీట్ లేదా స్వీట్ లేకుండా తయారు చేసుకోవచ్చు.. కొంచెం బెల్లం లేదా ఉప్పు ఇంకా పాలు లేదా మజ్జిగ కలుపుకుని తాగవచ్చు.. ఈ మజ్జిగ జావను ఉల్లిపాయ కాంబినేషన్ తో తీసుకుంటే చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రెండు రకాల రాగి జావలు కేవలం టేస్టీగా ఉండడమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నీరసం, బలహీనత వంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా వీటిని తమ డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు..

# సఫారీలపై భారత్‌దే లీడ్.. ఇవిగో గణాంకాలు!



ఇప్పటి వరకు ఓ లెక్కా. ఇక నుంచి మరో లెక్క. శనివారం నుంచి టీ20 ప్రపంచ కప్‌లో మజానిచ్చే సూపర్–8 పోరు మొదలుకానుంది. ఆదివారం (ఫిబ్రవరి 22) టీమ్ ఇండియా వంతు. తొలి మ్యాచ్‌లో అహ్మదాబాద్ వేదికగా దక్షిణాఫ్రికాతో తలపడనుంది. గ్రూప్ స్టేజ్‌లో ఇరు జట్లూ అజేయంగా సూపర్–8కి చేరాయి. సఫారీ జట్టుతో పోరు అంటే తేలికైన విషయం కాదు. మరి పొట్టి కప్ టోర్నీల్లో ఎవరు హైలైట్‌గా నిలిచారు? ఎవరిది ఆధిపత్యమో ఓ లుక్కేద్దాం..

**ఎలా ఉన్నాయంటే?**

భారత్ – దక్షిణాఫ్రికా ఇప్పటి వరకు ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌ల్లో ఏడు మ్యాచులు జరిగాయి. ఐదింటిలో టీమ్ఇండియా గెలిచింది.

దక్షిణాఫ్రికాపై అత్యధికంగా 2010లో భారత్ 186/5 స్కోరు చేసింది. అత్యల్పంగా 2007లో సఫారీ జట్టును 116/9 స్కోరుకే పరిమితం చేసింది.

పరుగులపరంగా సఫారీ జట్టుపై టీమ్ఇండియాకు 2007లో విజయం దక్కింది. ఆ మ్యాచ్‌లో 37 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. వికెట్లపరంగా.. 2014లో 173 పరుగుల టార్గెట్‌ను ఆరు వికెట్లు ఉండగానే ఛేదించింది.

2012లో ఒక్క పరుగు తేడాతో దక్షిణాఫ్రికాను భారత్ ఓడించింది. ఇదే అత్యల్ప తేడాతో గెలిచిన మ్యాచ్ కావడం గమనార్హం.

దక్షిణాఫ్రికాపై ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్ సురేశ్ రైనా. నాలుగు మ్యాచుల్లో 170 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ కూడా ఉంది. 60 బంతుల్లో 101 పరుగులు రాబట్టాడు. సఫారీ జట్టుపై అత్యధిక వ్యక్తిగత స్కోరు ఇదే.

భారత్ – దక్షిణాఫ్రికా జట్ల ప్లేయర్లలో ఎక్కువ సగటుతో పరుగులు చేసిన బ్యాటర్ మాత్రం డేవిడ్ మిల్లర్. మూడు మ్యాచుల్లో 103 సగటుతో ఆడాడు.

సెంచరీని సురేశ్ రైనా మాత్రమే చేయగా.. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ చెరో రెండేసి హాఫ్ సెంచరీలు రాబట్టారు. అత్యధిక సిక్సులు కొట్టిన బ్యాటర్‌గానూ రైనా (6) నిలిచాడు.

ఇరు జట్ల మధ్య పోరులో ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్లు ఆర్పీ సింగ్, రవిచంద్రన్ అశ్విన్. వీరిద్దరూ ఐదేసి వికెట్లు చొప్పున పడగొట్టారు. ఆర్పీ సింగ్ (4/13)దే బెస్ట్ బౌలింగ్. 2007లో నమోదు చేశాడు.

ఎక్కువ మ్యాచులకు నాయకత్వం వహించిన ప్లేయర్ ఎంఎస్ ధోనీ (5). ఎక్కువ విజయాలు నమోదు చేసిన సారథీ అతడే.. దక్షిణాఫ్రికాతో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్ మాత్రం రోహిత్ శర్మ (6).

గత టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇరు జట్లూ తలపడగా.. టీమ్ఇండియాదే విజయం. దక్షిణాఫ్రికాను ఓడించి రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

# సెమీస్‌కు వెళ్లే 4 జట్లు.. భారత టాప్ ప్లేయర్ల అంచనాలివే!




టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ – 8 దశ మొదలుకానుంది. ఇప్పటికే ఎనిమిది జట్లు నాలుగేసి చొప్పున రెండు గ్రూప్‌లుగా విడిపోయాయి. భారత్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే ఒక గ్రూప్ కాగా.. న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, పాకిస్థాన్ మరో గ్రూప్‌లో ఉన్నాయి. ప్రతి టీమ్ మూడు మ్యాచులు ఆడనుంది. టాప్–2లో నిలిచే టీమ్‌లు సెమీస్‌కు చేరతాయి. ఈ క్రమంలో సెమీఫైనల్‌లో అడుగుపెట్టే జట్లేవో భారత క్రికెటర్లు అంచనా వేశారు. మరి మీ 'నాలుగు' టీమ్‌లను కూడా ఎంపిక చేసుకోండి. కింది పోల్‌లో మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

**ఎవరు ఏం చెప్పారంటే?**

ఛతేశ్వర్ పుజారా: భారత్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్
మహ్మద్ కైఫ్: భారత్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్
యుజ్వేంద్ర చాహల్: భారత్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్
వరుణ్ ఆరోన్: భారత్, వెస్టిండీస్, ఇంగ్లాండ్, పాకిస్థాన్
సంజయ్ బంగర్: భారత్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక
సబా కరీం: భారత్, సౌతాఫ్రికా, శ్రీలంక, ఇంగ్లాండ్

# టీ20 వరల్డ్ కప్ లో ఆసీస్ కు ఊరట... చివరి మ్యాచ్ లో ఒమన్ పై గెలుపు

**ఒమన్‌ను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసిన ఆస్ట్రేలియా**

**విధ్వంసక హాఫ్ సెంచరీతో చెలరేగిన కెప్టెన్ మిచెల్ మార్ష్**

**నాలుగు వికెట్లతో ఒమన్ పతనాన్ని శాసించిన ఆడమ్ జంపా**

**కేవలం 9.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన కంగారూలు**

**టీ20 ప్రపంచకప్‌లో తమ ప్రస్థానాన్ని విజయంతో ముగించిన ఆసీస్**



ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియాకు ఊరట విజయం లభించింది. టోర్నీ ప్రారంభ దశలో దారుణంగా ఆడి సూపర్–8కి ముందే నిష్క్రమించిన ఆసీస్, తమ ప్రస్థానాన్ని ఒక ఘనమైన విజయంతో ముగించింది. శుక్రవారం పల్లెకెలె అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఒమన్‌పై 9 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (33 బంతుల్లో 64 నాటౌట్) విధ్వంసక హాఫ్ సెంచరీతో చెలరేగగా, బౌలింగ్‌లో ఆడమ్ జంపా (4/21) ఒమన్ పతనాన్ని శాసించాడు. 105 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (19 బంతుల్లో 32), కెప్టెన్ మిచెల్ మార్ష్ అద్భుతమైన ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ ఒమన్ బౌలర్లపై విరుచుకుపడి కేవలం 8.1 ఓవర్లలోనే తొలి వికెట్‌కు 93 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో మార్ష్ కేవలం 33 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హెడ్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ మ్యాక్స్‌వెల్‌తో కలిసి మార్ష్ లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఆస్ట్రేలియా కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టపోయి 108 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఈ ఛేదనతో, టీ20 ప్రపంచకప్ చరిత్రలో 100కు పైగా లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా ఇంగ్లండ్ రికార్డును ఆసీస్ సమం చేసింది.అంతకుముందు, టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియాకు ఆదిలోనే శుభారంభం లభించింది. ఇన్నింగ్స్ తొలి బంతికే జేవియర్ బార్ట్‌లెట్.. ఒమన్ ఓపెనర్ ఆమిర్ కలీమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత జతీందర్ సింగ్ (17), కరణ్ సోనవాలే కొంత ప్రతిఘటించినా, నాథన్ ఎల్లిస్ ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. పవర్‌ప్లే ముగిసేసరికి ఒమన్ కష్టాల్లో పడింది.మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ ఆడమ్ జంపా తన మాయాజాలం ప్రదర్శించాడు. తన వరుస ఓవర్లలో వికెట్లు తీసి ఒమన్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చాడు. జంపా దెబ్బకు హమ్మద్ మీర్జా, షోయబ్ ఖాన్, మెహ్రాన్ ఖాన్ వంటి కీలక బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు గ్లెన్ మ్యాక్స్‌వెల్ (2/13), బార్ట్‌లెట్ (2/27) కూడా రాణించడంతో ఒమన్ కోలుకోలేకపోయింది. ఒక దశలో ఒమన్ టాప్–4 బ్యాటర్లు బౌల్డ్ కావడం టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఇది తొలిసారి కావడం విశేషం. వసీం అలీ (33 బంతుల్లో 32) ఒంటరి పోరాటం చేసినా, ఒమన్ 16.2 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయింది.



**రోజ్ సర్దానా ఆధునిక గ్లామర్‌ను నిశ్శబ్ద చక్కదనంతో పునర్నిర్వచించింది**



# చైతూ ప్లాన్ మార్చారా? పవర్ స్టార్ డైరెక్టర్ తో నెక్ట్స్ నిజమేనా?

టాలీవుడ్ యంగ్ హీరో, యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం మిస్టిక్ థ్రిల్లర్ వృష కర్మ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ చిత్రం సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్ తో, విభిన్న కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఆ సినిమా పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఎలాంటి హడావుడి లేకుండా షూటింగ్ జరుపుకుంటున్న ఆ మూవీ విడుదల తేదీ త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. అయితే తండేల్ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగచైతన్య మళ్లీ ఫామ్ లోకి వచ్చారు. ఆ విజయంతో ఇకపై కొత్త తరహా కథలు, విభిన్న ప్రయోగాలు చేయాలని నిర్ణయించుకున్నట్టు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే ఇప్పుడు వృషకర్మ సినిమాను ప్లాన్ చేశారని టాక్. ఆ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని మేకర్స్ గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పుడు అసలు ఆసక్తికర విషయం ఏమిటంటే, చైతన్య 25వ సినిమా ఎవరితో అన్నదే. తొలుత ఆ ప్రాజెక్ట్ శివ నిర్వాణతో ఉంటుందని ప్రచారం జరిగింది. ఆ తర్వాత కొరటాల శివ పేరు కూడా వినిపించింది. కానీ ఆ రెండు కాంబినేషన్లు ఫైనల్ కాలేదు. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తున్న దర్శకుడు హరీష్ శంకర్ తో చైతూ సినిమా చేయబోతున్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే హరీష్ శంకర్ మాస్ పల్స్ తెలిసిన దర్శకుడిగా ఇప్పటికే మంచి పేరు సంపాదించారు. ఆయన గత చిత్రం మిస్టర్ బచ్చన్ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, మాస్ కథల్లో మంచి అనుభవం ఉంది. అందుకే ఇప్పుడు నాగచైతన్య కోసం పవర్ ఫుల్ మాస్ స్టోరీ సిద్ధం చేసినట్లు సమాచారం. సాధారణంగా లవ్ స్టోరీలు, సాఫ్ట్ రోల్స్ తో గుర్తింపు పొందిన చైతన్య.. మాస్ డైరెక్టర్ తో జతకట్టడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ మార్చి చివరి లేదా ఏప్రిల్ ప్రారంభంలో విడుదలయ్యే అవకాశముందని టాక్. ఆ సినిమా తర్వాత హరీష్‌చైతన్య కాంబినేషన్ పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇంతలో వృష కర్మ కూడా థియేటర్స్ లోకి రానుందని వినికిడి. ఏదేమైనా హరీష్, చైతన్య కాంబోలో భారీ మాస్ హిట్ వస్తుందని అక్కినేని అభిమానులు ఆశిస్తున్నారు.కాగా.. ఇప్పటికే కెరీర్ స్టార్టింగ్ లో కొన్ని మాస్ ప్రయత్నాలు చేసి ఫ్లాప్ ఎదుర్కొన్న నాగచైతన్యడ ఆ తర్వాత ప్రేమ కథలు, విభిన్న కథలతో విజయాలు సాధించారు. ఇప్పుడు మళ్లీ మాస్ వైపు అడుగులు వస్తున్నారా అనే ప్రశ్న అందరిలో ఆసక్తి కలిగిస్తోంది. మరి హరీష్– చైతూ కాంబినేషన్ నిజమవుతుందా? లేక మరో కొత్త సర్ప్రైజ్ రానుందా? అన్నది త్వరలో తేలనుంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com